# వాన వచ్చిన రాత్రి

బయట కొబ్బరిచెట్లు, నిస్సహాయంగా పొడుగైన ఆకులు ఆడిస్తూ అస్పష్టంగా కనబడుతున్నాయి. అంతటా అలుముకుపోయిన బూడిదరంగుతో ఆకాశం అస్పష్టంగా కనబడుతోంది. గదిలో మరీ చీకటిగా మరీ చల్లగా ఉంది. సూర్యుడు ఎప్పుడు అస్తమించాడో తెలియదు. రాత్రి ఎప్పుడు వచ్చిందో చెప్పడం కష్టం. మధ్యాహ్నంనించీ చీకటి పడుతోనే ఉంది. వాన పడుతోనే నల్లటి చూరుక్రింద మాత్రమే చినుకులవిసురు ఏటవాలుగా కనబడుతోంది. ఉంది ఎదురుఇంటి మందంగా వాన ఒకటే శ్రుతిలో వినబడుతోంది. మధ్య మధ్య మేఘాలు గొణుక్కుంటున్నాయి. అవతల అప్పుడప్పుడు తడి కొబ్బరి ఆకులు కొంచెంగా మెరుస్తున్నాయి. ఒక కొబ్బరి మట్టమీద ఒక కాకి ఒంటరిగా సోమరిగా కూర్చుంది. మధ్యమధ్య రెక్కలు దులుపుకుంటో! అది కావు మనడలేదు.వానవెలిసి పోలేకపోతుంది.

నేను కిటికీకి దగ్గరగా దుప్పటీ కప్పుకొని కూర్చున్నాను. లేచి దీప్న వెలిగించాలన్న ఊహ మనస్సులో తట్టి వెంటనే అడుక్కిపోతోంది. అన్ని వూహలూ అలాగే అడుక్కి పోతున్నాయి, నీళ్ళలో తాబేళ్ళలాగా. ఆ ఏటవాలు

"సలేం పెశే. పీకివాకా మెక్కా! ఇంకా దగ్గరగా జరుగు" గరగర బిగిసిన పళ్ళమధ్యనించి అన్నాడు.

"జల్లొత్తందిరా."

"తూరుపోనలు—ఎవర వొరనరో జల్లుండను."

"కడుపు నిండు గుంటే—కొంచెం సలేత్తుంతే" కిచకిచ గొంతుక ఏదో రహస్యం చెపుతున్నప్పుడులాగ.

"ఈ వో నెల్చిపోతే—"

లోపలినించి - ఆకలిగ నా గొంతుక్కి ఏదో అడ్డుపడింది. చలికీ— ఆకలికీ—పడదు. దుప్పటీ మంచం మీదకి గిరవటేశాను. ఇందాకటినుంచీ వేస్తోన్న ఆకలి ఇప్పటికి జ్ఞాపకం వచ్చింది. రబ్బరుజోడు తొడిగి పంచిపైకి దోపి గొడుగు తీసుకుని అరుగుమీదికి వచ్చాను.

"అయ్యగోరున్నారింట్లో" గరగర.

తలుపు తాళంవేసి గొడుగు తెరచి రోడ్డుమీదికి దిగాను. దారి జారు తోంది. చేతిలో గొడుగు ఒణుకుతోంది. ఒక అరుగుమీద కర్రితలుపుల మధ్యనించి కొంచెం తెలుగూ, కుట్టుమిషనుయొక్క వానవంటి జోరు వస్తు న్నాయి. ఇద్దరు ఒకే తువ్వాలు కప్పుకొని చెట్టాపట్టాలు వేసుకొని పళ్ళు టకటక మనిపిస్తో పోతున్నారు.

హోటలు గుమ్మాలు యెక్కి గొడుగు ముడిచాను. నేలఅంతా తడి కాళ్ళతో తడిపింది. యెలెక్ట్రిక్ దీపాలచుట్టూ దోమలు దెబ్బలాడుతున్నాయి. విస్తరి దగ్గర కూర్చున్నాను.

నాప్రక్కన కూర్చున్న పెద్దమనిషి ఆతని స్నేహితునితో అన్నాడు. "ఇంకా మీవాళ్ళు రాలేదుటోయి?"

"వొస్తే ఈ హోటలు కర్మం యెందుకూ?"

"ఋతువు మారిందోయి!" ఇద్దరూ నవ్వారు.

ఎదురువరసలో విద్యార్థులు ఇద్దరు పరధ్యానంగా భోజనం చేస్తున్నారు.

